జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడిపై దాడి

- ఎమ్మెల్యే సామేల్ అనుచరులే చేశారని ఆరోపణ!

చికిత్స పొందుతున్న మల్లేశ్

అడ్డగూడూరు, ఫిబ్రవరి 12 : సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారిశెట్టి మల్లేశ్‌పై మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. బాధితుడు తెలిపిన వివరాలు.. మండలంలోని మంగమ్మగూడెం గ్రామానికి చెందిన మల్లేశ్ మండల కేంద్రంలో మొబైల్ షాపు నిర్వహిస్తుంటాడు. మంగళవారం రాత్రి షాపు మూసేసి ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు మల్లేశ్ బైక్‌ను ఆపి విచక్షణా రహితంగా దాడి చేశారు. మల్లేశ్ కేకలు విన్న స్థానికులు ఘటనా స్థలం వద్దకు రాగానే దాడి చేసిన వారు పరారయ్యారు. కుటుంబ సభ్యులు, స్థానికులు మల్లేశ్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నాగోల్‌లో గల ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అదేరోజు రాత్రి దవాఖానకు వెళ్లి మల్లేశ్‌ను పరామర్శించారు. అనంతరం లక్ష్మీదేవికాల్వ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారగోని అంజయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేల్ అనుచరులే మల్లేశ్‌పై దాడి చేశారని ఆరోపిస్తూ సోషల్‌మీడియాలో ఓ వీడియో పోస్టు చేశారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే అనిల్

భీమనపల్లి గ్రామంలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 12 : గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని అంతమ్మగూడెం, ధోతిగూడెం, భీమనపల్లి, కనుముకుల గ్రామాల్లో బుధవారం పర్యటించి నాయకులు, ప్రజలతో మాట్లాడారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

నీటి ఎద్దడిని నివారించాలని తాసీల్దార్‌కు వినతి

తాసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న శ్రీనివాసపురం గ్రామస్తులు

ఆలేరు టౌన్, ఫిబ్రవరి 12 : మండలంలోని శ్రీనివాసపురంలో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం తాసీల్దార్ ఎన్.అంజిరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించిన బోరు మోటార్ పక్కన సర్వే నంబర్ 133 వ్యవసాయ భూమిలో రైతు బోరు వేయడంతో గ్రామ పంచాయితీ బోరులో నీటి నిల్వలు తగ్గాయన్నారు. దీంతో నీటీ ఎద్దడి ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వడ్ల శోభన్ బాబు, చౌడబోయిన కనకయ్య, స్వామి, చంద్రమౌళి, సంజీవులు, సత్యనారాయణ, సూరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బీసీలపై కపటప్రేమ : వెంకటేశ్

జివిలికపల్లి వెంకటేశ్

మోటకొండూర్, ఫిబ్రవరి 12: కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుండా కాలయాపన చేస్తూ బీసీలపై కపటప్రేమ చూపిస్తుందని ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను తప్పుల తడకగా చేసి బలహీన వర్గాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. బీసీలపై ప్రేమ ఉంటే స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. బీసీలను మోసం చేస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓడిస్తామని హెచ్చరించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న కాలనీ వాసులు

చౌటుప్పల్, ఫిబ్రవరి 12 : పట్టణంలోని వలిగొండ రోడ్డులో గల బృందావన కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు బుధవారం తాసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహారెడ్డికి వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించారు. మంచినీటి సరఫరా, మురికికాల్వలు, రోడ్లు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వినతిలో పేర్కొన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఎండిన వరి పంట పరిశీలన

ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న రైతు జేఏసీ నాయకులు

రాజాపేట, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంలో కాకళ్ల ఎల్లయ్యకు చెందిన పంట చేను సాగునీరు లేక ఎండిపోవడంతో బుధవారం రైతు జేఏసీ మండల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘం మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ మాట్లాడుతూ పదేండ్లుగా పండుగలా సాగిన వ్యవసాయం మళ్లీ దండుగ అనే రోజులు వస్తున్నాయన్నారు. ఈ ప్రాంతానికి సాగు జలాలు అందించక పోతే రైతులు మళ్లీ వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సందిల భాస్కర్‌గౌడ్, రామచంద్రం, సోమలింగం, చిగుళ్ల బీరయ్య, నాగపూరి పుల్లయ్య, రాజయ్య తదితరులున్నారు.

బ్రిడ్జి నిర్మించాలని రాస్తారోకో

కొలనుపాకలో రాస్తారోకో నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

ఆలేరురూరల్, ఫిబ్రవరి 12 : మండలంలోని కొలనుపాక పెద్దవాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలనుపాక చుట్టూ వాగులు ఉన్నందున ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే విధంగా గ్రామంలో గత వారం రోజులుగా మీషన్‌భగీరథ నీళ్లు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారుల స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం నాగరాజు, మామిడాల సోమయ్య, బాలమల్లేశం, తలారి వెంకటేశ్, గుండె బాల్‌నర్సయ్య, మామిడాల ప్రవీణ్ తదితరులున్నారు.

పేదలపై భారం మోపేలా కేంద్ర బడ్జెట్ : అనిల్‌కుమార్

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 12 : కేంద్ర బడ్జెట్ కార్పొరేట్‌కు అనుకూలంగా, పేదలపై భారం మోపేలా ఉందని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ అన్నారు. పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖనిజ సంపద లూటీ కోసం అడవులను బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని మోడీ సర్కారు చూస్తున్న తీరును ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సలగంజి వీరస్వామి, ఎల్లంకి మహేశ్, దాసరి లక్ష్మయ్య, ఇంజా హేమలత పాల్గొన్నారు.

వసతుల ఏర్పాటుకు చర్యలు : మున్సిపల్ కమిషనర్

మోత్కూరు, ఫిబ్రవరి 12 : రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని మసీదుల వద్ద పారిశుధ్య నివారణతో పాటు అసరమైన చోట వీధి లైట్లు ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కమిషనర్ కె.సతీశ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని అంగడి బజార్‌లోని మసీద్ వద్ద పరిసరాలను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మహ్మద్ ఖాజామియా, అలీ ఉన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన ఒడిశా ప్రతినిధులు

భువనగిరి కలెక్టరేట్ : బొల్లేపల్లి పీహెచ్‌సీని సందర్శించిన ఒడిశా ప్రతినిధుల బృందం

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 12 : జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మండలంలోని బొల్లేపల్లి పీహెచ్‌సీని ఒడిశా ప్రతినిధుల బృందం సభ్యులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ కింద నిర్వహిస్తున్న ఆరోగ్య సేవలు, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై అధ్యయనం చేశారు. గర్భిణుల సంరక్షణ, బాలింతల సందర్శన, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, పిల్లల ఆరోగ్య రోగ నిరోధకత, వృద్ధుల వైద్య సేవలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కింద నిర్వహిస్తున్న హెర్బల్ ఉద్యాన వనాన్ని పరిశీలించారు. వీరి వెంట సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డాక్టర్ జానకీరామ్, వైద్యాధికారి డాక్టర్ యామిని శృతి, డాక్టర్లు మురళి, కాంచన, పర్యవేక్షణ సిబ్బంది రమాదేవి, రేణుక, పుష్ప, విజయ, సురేశ్‌కుమార్, జేవిన్ రెడ్డి, స్వాతి, కవిత, అన్వర్ హుస్సేన్, వంశీ, డిపీఓ నెహ్రూ ఉన్నారు.

ఆలేరు టౌన్ : ఆలేరు, శారాజీపేట పీహెచ్‌సీలను కూడా ఒడిశా బృందం సందర్శించింది. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్లు విలియం కేరీ సిబ్బంది ఉన్నారు.

పాతగుట్టలో వైభవంగా చక్రతీర్థం

పాతగుట్ట పుష్కరిణిలో స్వామివారికి చక్రతీర్థ స్నానం

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి12 : పాతగుట్ట లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి చక్రతీర్థ స్నానం జరిపించారు. కల్యాణం, రథోత్సవంతో అలసిపోయిన స్వామివారిని చక్రతీర్థ సేవ నిర్వహించి శృంగారడోలోత్సవానికి సిద్ధం చేశారు. నిత్యారాధన, చతుర్వేద పారాయణ, నిత్య హవనం, మూలమంత్ర, మూర్తి మంత్ర జపాలు జరిపారు. అనంతరం మహాపూర్ణాహుతి మహోత్సవాన్ని నిర్వహించి, మధ్యాహ్నం చక్రతీర్థ మహోత్సవం చేశారు. నేడు ఉదయం 10 గంటలకు స్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహదాశీర్వచనం, పండిత సన్మానం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు ముగింపు పలుకనున్నారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు, డీఈఓ దోర్భల భాస్కర్ శర్మ, ప్రధానార్చకుడు నల్లన్‌తీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వేంకటాచార్యులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు బర్త్‌డే గిఫ్ట్

మొక్క నాటుతున్న సందిల భాస్కర్‌గౌడ్

రాజాపేట, ఫిబ్రవరి 12 : ఈ నెల 17న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేటీఆర్, సంతోశ్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం రాజాపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మోత్కుపల్లి బాలకృష్ణ, గజ్జల రాజు, బాలకృష్ణ, రాగిర్ కుమార్, అంజి, రాజు తదితరులున్నారు.

మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి : ఇక్బాల్

పట్టణ మైనార్టీ గురుకులంలో కూరగాయలను పరిశీలిస్తున్న జిల్లా ఆవాజ్ కమిటీ సభ్యులు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 12 : మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఇక్బాల్ అన్నారు. పట్టణంలోని మైనార్టీ గురుకులాలను బుధవారం ఆయన ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకులంలో 352 మంది విద్యార్థులకు కేవలం 16 బాత్‌రూమ్‌లు, స్నానపు గదులు ఒకేచోట ఉన్నాయని, అవి సరిపోక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు వేర్వేరుగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. నాన్ టీచింగ్ సిబ్బందికి రూ.18వేలు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు, ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే.లతీఫ్, ఉపాధ్యక్షుడు ఎండి.యూసుఫ్, నాయకులు ఎండి.సలీం, సాజిద్, నిహాల్ పాల్గొన్నారు.

కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌ను కలిసిన మర్చంట్ అసోసియేషన్

కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ పద్మను కలిసిన మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 12 : పట్టణ, రూరల్ మర్చంట్ అసోసియేషన్ ఆఫ్ ఎలక్ట్రికల్, ప్లంబర్, పెయింట్స్, శానిటరీ అండ్ టైల్స్ నూతన కమిటీని బుధవారం ఆ సంఘం కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు భువనగిరి కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ పి.పద్మను ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. కమిటీ అధ్యక్షుడు మీసాల నరేశ్, ప్రధాన కార్యదర్శి తెల్గురి రాములు, సభ్యులు చేగూరి శంకర్, ఏడెడ్ల లింగారెడ్డి, గుండు అర్జున్‌రెడ్డి, కృష్ణ, విశాల్, సురేందర్‌రెడ్డి, ఎంపాల మల్లారెడ్డి, కరుణాకర్, రవి పాల్గొన్నారు.

దీపం వెలిగించి ప్రతిజ్ఞ చేస్తున్న నర్సింగ్ విద్యార్థులు

ఎయిమ్స్ నర్సింగ్ విద్యార్థుల ప్రమాణ స్వీకారం

బీబీనగర్, ఫిబ్రవరి 12 : మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్ 2024 బ్యాచ్ నర్సింగ్ విద్యార్థుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.లత ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన 56 మంది విద్యార్థులు దీపాన్ని వెలిగించి వృత్తిలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వికాస్ భాటియా మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత, వృత్తి జీవితంలో నిజాయతీగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్టాండింగ్ అకడమిక్ కౌన్సిల్ చైర్‌పర్సన్ డా.వసంత కామత్, ప్రొఫెసర్ డా.సుబ్బయ్య షణ్ముగం, ప్రొఫెసర్ డాక్టర్ జార్జ్ ఏడీ సోజా పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై అవగాహన

అరూరు జడ్పీహెచ్‌ఎస్‌కు పొగాకు రహిత సర్టిఫికెట్ అందిస్తున్న వైద్యాధికారి డాక్టర్ సుమన్‌కల్యాణ్

వలిగొండ, ఫిబ్రవరి 12 : మండలంలోని అరూరు జడ్పీహెచ్‌ఎస్‌లోని విద్యార్థులకు పొగాకు, డ్రగ్స్‌పై డాక్టర్ సుమనఖ కల్యాణ్ ఆధ్వర్యంలో బుధవారం ఆవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కావొద్దన్నారు. అనంతరం పాఠశాలకు పొగాకు రహిత సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రసిధ్, సిబ్బంది పాల్గొన్నారు.

గొంతు నులిమి వృద్ధురాలి హత్య

- ఒంటి మీది నగలు, నగదు చోరీ

మణెమ్మ (ఫైల్)

ఆలేరు టౌన్, ఫిబ్రవరి 12 : పట్టణంలో బుధవారం సాయంత్రం వృద్ధురాలిని హత్యచేసి ఒంటి మీది నగలు, నగదు చోరీ చేశారు. బంధువులు తెలిపిన వివరాలు..పట్టణంలోని 11వ వార్డుకు చెందిన తునికి మణెమ్మ (80) ఇంట్లో ఒంటరిగా ఉంటున్నది. అదే ఇంట్లో ఒక భాగంలో కుమారుడి కుటుంబం ఉంటున్నది. బుధవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి గుర్తు తెలియని వ్యక్తి మణెమ్మ ఇంటికి వచ్చి కొద్ది సేపు మాట్లాడాడు. అనంతరం వృద్ధురాలి గొంతు నులిమి హత్య చేసి మెడలోని 4 తులాల బంగారు తాడు, చెక్కుడు సంచిలోని నగదును ఎత్తుకెళ్లాడు. 5 గంటలకు పని మనిషి ఇంటికొచ్చి చూసేసరికి మణెమ్మ విగితజీవిగా పడి ఉండడాన్ని గమనించింది. వెంటనే స్థానికులను పిలువడంతో చోరీ జరిగిందని గ్రహించి వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా నిందితుడిని ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. జనగామ జిల్లాకు చెందిన దగ్గరి బంధువే ఘాతుకానికి పాల్పడ్డాడని పోలీసులు అనుమానిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కే. రజనీకర్ చెప్పారు.

రైళ్లు ఆపాలని జీఎంకు వినతి

రామన్నపేట, ఫిబ్రవరి 12 : రామన్నపేటలో నారయాణాద్రి, ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని వివిధ పార్టీల నాయకులు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను కోరారు. బుధవారం ఆయన విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తూ రామన్నపేటలో కొద్దిసేపు ఆగడంతో స్థానిక నాయకులు కలిసి కరోనా సమయంలో రద్దు చేసిన నారయాణాద్రి, ఫలక్‌నుమా రైళ్లను రామన్నపేట స్టేషన్‌లో ఆపాలని వినతిపత్రం అందించారు. వారిలో గోదాసు పృథ్వీరాజ్, కన్నెకంటి వెంకటేశ్వరచారి, కట్కూరి భిక్షపతి, ఊట్కూరి మల్లేశం, వడ్లకొండ సాయి, మోటె సందీప్ తదితరులున్నారు.

స్వార్థం కోసమే ఎమ్మెల్యే సామేల్‌కు వ్యతిరేకం : కాంగ్రెస్

మోత్కూరు, ఫిబ్రవరి 12 : తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్‌పై ఆధిపత్యం కోసం కాంగ్రెస్‌లో కొందరు నాయకులు స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అడ్డగూడూరులో ఇసుక దందా చేసే వారికి, మోత్కూరులో ప్రభుత్వ భూమిని రియల్ వ్యాపారితో కలిసి దోచుకుందామనుకున్న వాళ్లకు ఎమ్మెల్యే సామేల్ సహకరించకపోవడంతో మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వ్యతిరేకంగా సామేల్ వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కొత్త, పాత అని వివక్ష రేపుతూ పార్టీకి నష్టం చేకూరుస్తున్నారని మండి పడ్డారు.

విద్యాఆగ్రోస్ మిల్లులో రెండో రోజూ తనిఖీలు

రామన్నపేట, ఫిబ్రవరి 12 : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోని విద్యా ఆగ్రోస్ రైస్ మిల్లులో బుధవారం రెండో రోజు సివిల్ సప్లయ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. రికార్డులను పరిశీలించి కొనుగోలు చేసిన ధాన్యం, నిల్వ ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. తనిఖీల్లో డీఎం హరికృష్ణ, డీఎస్ఓ వనజాత, ఏఎస్ఓ రోజారాణి, డీటీ బాలమణి పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈగా సుదర్శన్

మోటకొండూర్, ఫిబ్రవరి 12 : మండల విద్యుత్ ఏఈగా సుదర్శన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు ఏఈని సన్మానించారు. లైన్‌మెన్లు సత్తయ్య, కృష్ణరెడ్డి, బాలరాజు, ఏఎల్ఎంలు బొట్ల నరేశ్, రమేశ్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 12 : పోచంపల్లి నుంచి దిల్‌సుఖ్‌నగర్ వరకు కొత్త ఆర్టీసీ బస్సును బుధవారం పట్టణ కేంద్రంలో ప్రారంభించారు. కార్యక్రమంలో పాక మల్లేశ్ యాదవ్ గునిగంటి వెంకటేశ్, కుడికాల రామ్‌నరసింహా, కొండమడుగు రాజు, చెరుకు ఆనంద్, జగన్ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి : నర్సిరెడ్డి

శిక్షణలో మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనర్ నర్సిరెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 12 : సాధారణ ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది నియమ నిబంధనలను తప్పక పాటించాలని మాస్టర్ ట్రైనర్లు కడారి నర్సిరెడ్డి, హరినాథ్‌రెడ్డి సూచించారు. పట్టణ పరిధిలోని వెన్నెల కళాశాలలో సాధారణ ఎన్నికలు 2025కు సంబంధించిన స్టేజ్-1, 2 అధికారులకు బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ నాగిరెడ్డి శిక్షణ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో ట్రైనర్లు చిత్త రంజన్, అశోక్, నరేందర్‌రెడ్డి, తడక రాజు, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు కోడ్ వర్తించదా?

కొలనుపాక జడ్పీహెచ్‌ఎస్‌లో సీసీ కెమెరాలను అందిస్తున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరురూరల్, ఫిబ్రవరి 12 : మండలంలోని కొలనుపాక జడ్పీహెచ్‌ఎస్‌లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ సీసీ కెమెరాలను బహూకరించారు. ఆయన పుట్టినరోజు కావడంతో పాఠశాలలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఇలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని పతిపక్షనాయకులు ప్రశ్నిస్తున్నారు. కోడ్ కాంగ్రెస్ నాయకులకు వర్తించదా?, జిల్లా అధికారులు స్పందించి సహకరించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

'జబీనా మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి'

పాలడుగులో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

మోత్కూరు, ఫిబ్రవరి 12 : మండలంలోని దాచారం జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయురాలు జబీనా రోడ్డు ప్రమాదంలో మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని పాటిమట్ల క్రాస్ రోడ్డు వద్ద విద్యార్థులు, నాయకులు రాస్తారోకో చేశారు. జాతీయ రహదారి పనులు చేస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు. రోడ్డుపై సరైన సూచిక బోర్డులను ఏర్పాటు చేయక పోవడం వల్లే గుర్తు తెలియని వాహనం ఢీకొని టీచర్ జబీనా మృతి చెందారన్నారు. తగిన విచారణ జరిపి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, వినయ్‌కుమార్, నవీన్ మధుసూదన్, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నారాయణరెడ్డి, బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులు

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 12 : నృసింహసాగర్‌లో సర్వం కోల్పోయిన భూనిర్వాసితులకు నష్ట పరిహారం త్వరగా చెల్లించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి కోరారు. ఈమేరకు బుధవారం బీఎన్ తిమ్మాపురం గ్రామ నిర్వాసితులతో కలిసి నష్టపరిహారం విషయమై అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. తిమ్మాపురంలో ఇండ్లు శిథిలావస్థకు చేరి కూలిపోయే స్థితికి చేరుకున్నాయని, ప్రాజెక్టులో నీరుండడంతో పాములు ఇండ్లలోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో గ్రామ సభలు నిర్వహించి ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు వల్దాస్ రాజ్ కాళభైరవ, వలందాసు గండయ్య, పిన్నం గణేశ్, హరినాథ్, సుదర్శన్ పాల్గొన్నారు.

1104 యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

బీబీనగర్ విద్యుత్ కార్యాలయ ఆవరణలో 1104 జెండా ఆవిష్కరించిన యూనియన్ సభ్యులు

బీబీనగర్, ఫిబ్రవరి 12 : విద్యుత్ శాఖ ఉద్యోగుల 1104 యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో సెక్షన్ లీడర్ లుంబానాయక్ ఆధ్వర్యంలో యూనియన్ జెండాను ఆవిష్క